# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఆదిలాబాదు నియోజకవర్గ శాసన సభ్యులు పాయల శం కర్

ముున్సిపల్ విలీన వార్డుల అభివృద్ధికి 30 కోట్లు

స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్

ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 17 ఏప్రిల్ 2026 పేజీలు : 8


## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా

# రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు





పాల్గొన్న 250 రిమ్స్ విద్యార్థులు

పోలీసులు, డాక్టర్లు ప్రజలను రక్షించే వ్యవస్థలో విధులను నిర్వర్తిస్తున్నారు

రోడ్డుపై హెల్మెట్ ధరించి పిల్లల తో వెళ్తున్న ఇద్దరూ వాహన దారులకు పిల్లల హెల్మెట్లు అందజేత

డిఫెన్సివ్ డ్రైవింగ్, హెల్మెట్ ఆవశ్యకత పై అవగాహన

ద్విచక్ర వాహనంపై ఉన్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్



99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజులపాటు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అనే కార్యక్ర మాలలో గురువారం మధ్యా హ్నం స్థానిక రిమ్స్ ఆసుపత్రి లో గల రిమ్స్ ఆడిటోరియం లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అ వగాహన సదస్సులో రాష్ట్ర గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా. అనిల్ కు మార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అ త్యంత అవసరమని..


14




## ధాన్యం సేకరణ ప్రక్రియలో వేసవి దృష్ట్యా రక్షణ చర్యలు

ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, సేకరణ పనులను నిర్వహించే సిబ్బంది రక్షించడానికి నిర్దిష్ట చర్యలను తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు.



## అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలి

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చెన్నూ ర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ..



# డిలిమిటేషన్‌తో దక్షిణ భారతదేశ ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళన



**మంచిర్యాల, 16,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రస్తుత నియోజకవర్గ పునర్విభజన (డిలిమిటేషన్) ప్రక్రియలో దక్షిణ భారత దేశానికి ఉన్న ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికగా చూస్తే పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశం ప్రాతినిధ్యం సుమారు 3 శాతమే ఉన్నప్పటికీ, ఆర్థికంగా దేశ అభివృద్ధిలో దాని వాటా 5 నుంచి 6 శాతం వరకు ఉందని ఆయన తెలిపారు.డిలిమిటేషన్ ప్రక్రియలో కొన్ని రాజకీయ శక్తులు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ విధానాల కారణంగా దక్షిణ భారతదేశానికి ఉన్న రాజకీయ వాటా మరింత తగ్గే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన అన్నారు."దక్షిణ భారతదేశ స్వరాన్ని అణచివేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను మేము ఖచ్చితంగా వ్యతిరేకిస్తాం. ప్రజల హక్కుల కోసం మా గళాన్ని బలంగా వినిపిస్తాం" అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన సమానత్వం, ప్రాతినిధ్య హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని ప్రాంతాలకు సముచిత న్యాయం జరగాలని ఆయన కోరారు.అలాగే, "దక్షిణ భారతదేశం నుంచి ఓట్లు అవసరం లేకపోతే, మొత్తం వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఏమిటి? డిలిమిటేషన్ ఎందుకు చేస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. దక్షిణ భారతదేశ నిధులను ఆ ప్రాంత అభివృద్ధికే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు.దక్షిణ భారతదేశ స్వరం దక్షిణ భారతదేశంలోనే అణచి వేయకుండా, సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియలో వేసవి దృష్ట్యా రక్షణ చర్యలు

## జిల్లా కలెక్టర్ కె.హరిత



కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, సేకరణ పనులను నిర్వహించే సిబ్బంది రక్షించడానికి నిర్దిష్ట చర్యలను తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, మంచిర్యాల, గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ వంటి జిల్లాలలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు, హమాలీలకు వడదెబ్బ తగలకుండా నివారించడానికి చల్లటి తాగునీరు, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్. అందించే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రత వడదెబ్బకు గురి కాకుండా రైతులు తమ ధాన్యాన్ని ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత తీసుకువచ్చేలా ప్రోత్సహించాలని మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య కాలంలో ధాన్యం దించడం, తూకం వేయడం వంటి శారీరక శ్రమతో కూడిన బహిరంగ పనులను పరిమితం చేయాలని, రైతులు ఎండలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి, ఖచ్చితమైన టోకెన్ అపాయింట్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఐస్ ప్యాక్‌లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక థర్మామీటర్లు కలిగిన ప్రథమ చికిత్స కిట్లు తప్పక అందుబాటులో ఉండాలని తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 108 అంబులెన్స్ సేవకు సంబంధించిన సంప్రదింపు వివరాలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించేలా అధికారులు, పర్యవేక్షకులకు తగిన శిక్షణ ఇవ్వాలని, కళ్లు తిరగడం వికారం కలగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, గందరగోళం తీవ్రమైన అలసట లక్షణాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు దాహం వేయకపోయినా తరచుగా నీరు త్రాగాలని, టీ కాఫీకి దూరంగా ఉండాలని, తలను కప్పుకోవడానికి గొడుగులు, టోపీలు దూది తువ్వాళ్లను వినియోగించాలని, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని తెలిపారు. ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి మజ్జిగ నిమ్మరసం వంటి వాటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. రైతులు ఎద్దుల బండ్లపై వస్తుంటారని ఈ క్రమంలో జంతువుల కోసం ప్రత్యేక నీడ ఉన్న ప్రదేశాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పశువులలో వేడి ఒత్తిడిని నివారించడానికి, వాటి తొట్టెలలో తాజా, చల్లని నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో తీవ్రమైన వేడి కారణంగా, అకస్మాత్తుగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఈ సందర్భంలో వరి తడవకుండా నివారించడానికి టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఇలాంటి అవాంతరాలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు

## గ్రామాల అభివృద్ధి కోసమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**జన్నారం,ఏప్రిల్16(ప్రజాజ్యోతి)** గ్రామాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తహసిల్దార్ బక్కయ్య ఎంపీడీవో ఉమర్ షరీఫ్‌లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున జన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభను 29 గ్రామ పంచాయతీల సర్పంచులు,మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో 99 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామాల్లో మౌలిక వసతుల తో పాటు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కిరణ్, డాక్టర్ ఉమాశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు ప్రజల మద్దతు మండలంలో విస్తృత సమావేశం



**జైపూర్, ఏప్రిల్ 16:** ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంపై జైపూర్ మండలంలో విస్తృత స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. మండలంలోని రైతు వేదికలో జరిగిన ఈ సమావేశానికి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రాజస్వ మండలాధికారి జి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం, ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, సమర్థవంతమైన అమలుకు అన్ని వర్గాల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. తదనంతరం వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, తాగునీరు, గృహ నిర్మాణం వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతిని వివరించారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జి. సత్యనారాయణ, తహసీల్దార్ వనజా రెడ్డి,ఎంపీఓ శ్రీపతి బాపు రావు, పీఆర్ ఏఈ బి. రాజ్ కుమార్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఆర్. మహేందర్, వ్యవసాయ అధికారి శివలీల,మెడికల్ ఆఫీసర్ ముస్తఫా,మండల విద్యాధికారి బి. శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, హౌసింగ్ ఏఈ కాంక్ష, ఏపీఓ బాలయ్య, డీఆర్‌డీవి సీసీ రాజన్నతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నల్ ఆడిట్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ సూచనలు**



**మంచిర్యాల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ గురువారం ఉదయం ఇంటర్నల్ ఆడిట్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం లో ఉద్యోగులు, అధికారులు సమయపాలన పాటిస్తు న్నారా లేదా అనే అంశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.సింగరేణిలో అత్యంత కీలకమైన ఆడిట్ విభాగం పనితీరుపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటర్నల్ ఆడిట్ అధికారులతో కలిసి కార్యాలయ పరిధిలో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు.ఆడిట్ రికవరీలు, పెండింగ్ ఆడిట్ మెమోలు, హౌస్ బిల్డింగ్ లోన్ ఇంట్రెస్ట్ రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌లపై ప్రధానంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల్లో నిబద్ధత పెంపొందించేందుకు గనులు, ఆసుపత్రులు తదితర విభాగాల్లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.మస్టర్ పడ్డ ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయం పూర్తయ్యేంత వరకు విధుల్లోనే ఉండాలని, మధ్యలో కార్యాలయం విడిచిపెట్టకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తరచూ సర్ప్రైజ్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. సింగరేణిలో ఆడిట్ విభాగం అత్యంత కీలకమని, ఉద్యోగులు ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా రికవరీలు, రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ ఆడిట్ డీజీఎం దామోదర్ రావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు శేషకుమారి, బి. రామకృష్ణ, ఎస్. ఉదయ్ కిరణ్ రెడ్డి, క్లరికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజకీయ కారణాలవల్లే ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతున్న సింగరేణి

**రూ.53 వేల కోట్ల బకాయిల వసూళ్లలో విఫలమైన గుర్తింపు సంఘాలు**
**ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ స్వార్థ విధానాలే కారణం**
**బీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్**





**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రాజకీయ జోక్యాల కారణంగానే సింగరేణి సంస్థ ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతుందని, సంస్థకు రావాల్సిన సుమారు 53 వేల కోట్ల బకాయిలను రాబట్ట డంలో గుర్తింపు సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని బీకేఎం ఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ విమర్శించారు. ఈ పరిస్థితులకు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాల స్వార్థ విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. గురువారం స్థానిక బీఎంఎస్ భవన్‌లో యూనియన్ ఉపాధ్యక్షుడు బి. రాంసింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక రాజకీయ జోక్యంతో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని ఆర్థికంగా బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. డిసెంబర్ 2025 నాటికి సింగరేణికి రావాల్సిన సుమారు 50 వేల కోట్ల బకాయిలను తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో వంటి ప్రభుత్వ సంస్థల నుంచి వసూలు చేయడంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యా యని అన్నారు. దీనివల్ల సంస్థపై ఆర్థిక ఒత్తిడి మరింత పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ, కార్మిక సమస్యల పరిష్కారంలో, యాజమాన్యంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపో వడం బాధాకరమని అన్నారు. గుర్తింపు కాలం ముగిసిన తర్వాత ఆందోళనలు చేపట్టడం అనవసరమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సొంతింటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్, చీఫ్ ఫార్మసిస్ట్, చీఫ్ రేడియాలజీ, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ వంటి క్యాడర్ స్కీమ్‌ల అమలులో కూడా వైఫల్యం కనిపించింద న్నారు. నర్సులకు ఆఫీసర్ గ్రేడ్ ఇవ్వడంపై చేసిన హామీలు అమలు కాలేదని ప్రశ్నించారు. మారుపేర్ల సమస్యతో కార్మికులు ఆందోళనలు చేస్తున్నప్పటికీ వాటి పరిష్కారంలోనూ నిర్లక్ష్యం చూపారని విమర్శించారు. కొత్త గనుల కేటాయింపులో కూడా రాజకీయ కారణాలతో సింగరేణికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో గనులు రాకుండా అడ్డుకున్న సంఘాలే ఇప్పుడు వేలం ద్వారా గనులు పొందాలని చెప్పడం అవగాహన లోపమని అన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ రాజకీయాలకు అతీతంగా సింగరేణి సమస్యలపై పోరాటం చేస్తోందన్నారు. బొగ్గు బ్లాకుల వేలం ద్వారా కొత్త గనులు సాధించి సంస్థ మనుగడకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్మికులు బీఎంఎస్‌ను ప్రత్యామ్నా యంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన సవరణ కాలపరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో, జూలై 1 నుంచి అమలులోకి వచ్చే 12వ వేతన సవరణ కోసం జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా గేట్ మీటింగ్‌లు నిర్వహించ నున్నట్లు తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ఈ విషయమై లేఖ పంపినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్, ఎం. శ్రీనివాస్, కాసర్ల మోహన్, ఉదయ్, భీమా, బాలకృష్ణ, అశోక్, ఠాగూర్, నరేష్, చంద్రశేఖర్, బి. రవి, వడ్డీ కాసులు, శైలేందర్, వీర కుమార్, రాజేష్, ఆత్రేయ, సుధాకర్, సంగం చందర్, ఇనుపనూరి నాగేశ్వరరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట పాఠశాలలో అధికారుల తనిఖీ



**ధర్మారావుపేట,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** పీఎం-అజయ్ పథకంలో భాగంగా ధర్మారావుపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు ఎం. భరత్ కుమార్, జంబోజు సత్తయ్య గురువారం సందర్శించారు. పాఠశాలలో బోరుబావి, కిచెన్ షెడ్, భవన మరమ్మత్తులు, గ్రౌండ్ అభివృద్ధి అవసరమని వారు గుర్తించారు. వీటిని గ్రామ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలని సూచించారు. టాయిలెట్ల నిర్వహణపై అసహనం వ్యక్తం చేస్తూ వివరణ కోరారు. విద్యార్థుల చదువుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఫోన్‌ల కొనుగోలులో అవినీతి ఆరోపణలు నిరాధారం: సుగుణక్క

**మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం: కాంగ్రెస్ విమర్శ**
**పోషణ్ అభియాన్ ఫోన్‌ల కొనుగోలు పారదర్శకంగా జరిగింది**
**జి ఇ ఎం పోర్టల్ ద్వారా నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ**
**రాజకీయ లాభాల కోసం అసత్య ఆరోపణలు చేయొద్దు: సుగుణక్క**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** పోషణ్ అభియాన్ పథకం కింద అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ చేసిన విమర్శలను ఆమె తీవ్రంగా ఖండించారు.గురువారం డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలతో కలిసి మాట్లాడిన సుగుణక్క, రాజకీయ లాభాల కోసం మంత్రి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో అసత్య ప్రచారం జరుగుతోందని మండిపడ్డారు.పోషణ్ అభియాన్ పథకం కింద 2025--26 ఆర్థిక సంవత్సరానికి 38,130 స్మార్ట్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జెమ్ పోర్టల్‌లో పారదర్శకంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. టెండర్ ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు.అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సిబ్బందికి మెరుగైన సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవల నాణ్యతను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె చెప్పారు. మంత్రి సీతక్కపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు ఉబెద్ బిన్ యహియా (తారిక్) బాయ్, కట్కూర్ భీంరావ్, జనరల్ సెక్రటరీలు గదివేణి మల్లేష్, నాంపల్లి శంకర్, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, రాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో 'నో హెల్మెట్ నో ఎంట్రీ' అమలు

## రహదారి భద్రతపై పోలీసుల దృష్టి, ప్రభుత్వ కార్యాలయాలు,పెట్రోలు బంకుల్లో కఠిన చర్యలు.

**మందమర్రి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి ):** రహదారి ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను రక్షించాలనే లక్ష్యంతో మందమర్రి పోలీసులు 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను అమలు చేయాలని నిర్ణయించారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న 'అరైవ్ అండ్ అలైవ్ ' కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.ఈ నిబంధన ప్రకారం, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, ఎంఆర్ఓ కార్యాలయం వంటి కీలక ప్రదేశాలతో పాటు పెట్రోలు బంకుల్లో కూడా ప్రవేశం నిరాకరించబడుతుంది. దీనికి సంబంధించి సంబంధిత ప్రదేశాల్లో సూచన బోర్డులను ఏర్పాటు చేసి అమలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కావడం వల్లే ప్రాణనష్టం జరుగుతుందని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.హెల్మెట్ ప్రాముఖ్యతపై




ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రతపై సందేశాన్ని చేరవేశారు. పోలీసులు స్వయంగా హెల్మెట్లు ధరించి ర్యాలీలో పాల్గొనడం ద్వారా ఆదర్శంగా నిలిచారు.'సురక్షిత ప్రయాణం సుఖమయ జీవితం' అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చైతన్యం కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో ఈ నిబంధన విజయవంతం అవుతుందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుడిరేవు పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుక



**దండేపల్లి,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి ):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ భరత్, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్తయ్య సూచించారు. మండలంలోని గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అనంతరం ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. గ్రాడ్యుయేషన్ వస్త్రధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయురాలు శ్యామల, మల్లూరు శ్రీనివాస్, సి.ఆర్.పిలు నరసయ్య, రాజ మహమ్మద్, రమేష్, కమిటీ చైర్మన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చెన్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్ రావు, తహసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ మోహన్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మహేష్ ప్రసాద్ తివారి, సి.ఐ. బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు కొనసాగుతున్నాయని, సన్నరకం వడ్లకు బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సుమారు 3,500 ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, అర్హులైనవారు దరఖాస్తు చేస్తే మంజూరు చేసే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇళ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు గుత్తేదారుల ద్వారా నిర్మాణం చేపడతామని, ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళ్యాణ లక్ష్మీ పథకం కింద అర్హులందరికీ ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు.జిల్లాలో పెన్షన్ల కోసం దాదాపు 9 వేల దరఖాస్తులు అందాయని, వాటిని పరిశీలించి అర్హులకు మంజూరు చేస్తామని చెప్పారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారికి నిబంధనల ప్రకారం మంజూరు చేసే చర్యలు తీసుకుంటామన్నారు.చెన్నూర్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం తుది దశలో ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల చేరికలు 3 శాతం పెరిగాయని, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మార్పు జరుగుతోందన్నారు.పాఠశాలల్లో ఆర్.ఓ. ప్లాంట్లు ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నామని, డైట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం




అందిస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారులు, మురుగు కాలువల అభివృద్ధితో పాటు సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు జరుగుతోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రతి గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని సూచించారు. డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులతో పనులు చేపడుతున్నామని, పెండింగ్ బిల్లులు సమర్పిస్తే చెల్లింపులు జరిపే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్ నిర్వహణకు స్వయం సహాయక సంఘాలకు అవకాశాలు ఇస్తున్నామని చెప్పారు. మహిళలు రుణాలను సకాలంలో చెల్లించి మరింత అభివృద్ధి చెందాలని సూచించారు.తదుపరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో పాల్గొని రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఇంతకుముందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే అమృత్ 2.0 పథకంలో భాగంగా నిర్మిస్తున్న నీటి ట్యాంకుల పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై విస్తృత అవగాహన

**...క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయొచ్చు**

**..ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ సందీప్ తుల**




**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని డాక్టర్ సందీప్ తుల పేర్కొన్నారు. గురువారం మంచిర్యాలలోని నార్త్ ఇన్ హోటల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో యశోద ఆసుపత్రి, సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ సందీప్ తుల క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్ అనేది ఒకే వ్యాధి కాకుండా అనేక రకాలుగా విభజించబడిన ప్రాణాంతక వ్యాధుల సమూహమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 100కి పైగా రకాల క్యాన్సర్లు ఉన్నాయని, శరీరంలోని ఏ భాగానికైనా ఈ వ్యాధి రావచ్చని స్పష్టం చేశారు. ప్రధానంగా కనిపించే క్యాన్సర్ రకాల గురించి వివరిస్తూ బ్రెస్ట్, లంగ్, లివర్, స్టమక్, కొలన్, సర్వికల్, ప్రోస్టేట్, బ్లడ్ (ల్యూకేమియా), స్కిన్ క్యాన్సర్లు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో కూడిన హైపర్ సైట్ అడ్వాన్స్‌డ్ రేడియేషన్ మెషిన్ ద్వారా క్యాన్సర్ కణతులను స్పష్టంగా గుర్తించి, ఖచ్చితమైన చికిత్స అందించవచ్చని వివరించారు.క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ నిర్దిష్ట కాల వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ధూమపానం, మద్యం సేవించడం, అశుభ్ర జీవనశైలి, పోషకాహారం లోపం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని హెచ్చరించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ సందీప్ తుల సమాధానాలు ఇచ్చారు. క్యాన్సర్‌పై సరైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ మల్లేష్ పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో నలుగురికి తీవ్రగాయాలు.



జన్నారం,ఏప్రిల్16(ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని చింతల పల్లె గ్రామంలో బుధవారం సాయంత్రం వీధికుక్కల దాడిలో నలుగురు తీవ్రంగా గాయప డ్డారు. చింతలపల్లె గ్రామానికి చెందిన మెట్పెల్లి గంగాజల, బూరగడ్డ పుష్పలత,గట్టు శ్రీరామ్,గట్టు రాజన్న లపై దాడి చేయగా వారు తీవ్రంగా గాయప డ్డారు. చేతులపై,కాళ్లపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు రెండు ఆవుల పైన కూడ కుక్కలు దాడి చేశాయి. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మండలం లో వీధి కుక్కల దాడి రోజు రోజుకు పెరిగిపోతుందని, ఇప్పటికే చాలామంది తీవ్రంగా గాయాల పాలయ్యారని, వెంటనే అధికారులు వీధి కుక్కలు, పిచ్చికుక్కల పై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి: కలెక్టర్ హరిత



ఆసిఫాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆరోగ్య సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరగనున్నందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల మధ్య బయటకు వెళ్లకుండా ఉండాలని, అవసరమైతే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, శు ద్ధమైన త్రాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి దోమల వ్యాప్తిని నివారించాలని, ప్రజల భాగస్వామ్యంతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో భాగంగా గర్భిణీల వివరాలు శాతం నమోదు చేయడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సరైన చికిత్స అందించాలని చెప్పారు. మాతా, శిశు మరణాలు లేకుండా వైద్యులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాల్లో నెలకు రెండు సార్లు వైద్య బృందాలు పర్యటించి గిరిజనుల్లో మధుమేహం, రక్తపోటు బాధితులను గుర్తించి చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావే శంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన కొనుగోలు చేసిన కేసులు తప్పవు మంచిర్యాల్ డిసిపి ఏ.బాస్కర్ ఐపీఎస్

### నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్ట్

### 150 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు.

### ఇద్దరు కొనుగోలుదారులు, ఒక ఆటో డ్రైవర్ అరెస్టు, పరారీలో సూత్రధారి.



తాండూర్ ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన కొనుగోలు చేసిన కేసులు తప్పవని మంచిర్యాల్ డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ అన్నారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్), మంచిర్యాల డిసిపి ఏ.బాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజున నకిలీ పత్తి విత్తనాలను పెట్టుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించినట్లు మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు. గురువారం తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు బోయపల్లి బోర్డ్ చీ-363 సమీపంలో ఆటోలో బెల్లంపల్లి నుండి తాండూర్ కు నకిలీ పత్తి విత్తనాలను డంపు చేస్తున్నారని సమాచారం మేరకు ఎస్సై ప్రసాద్, వ్యవసాయ అధికారిని కొండలే సుష్మ సిబ్బందితో కలిసి బోయపల్లి బోర్డ్ వద్ద తనిఖీ చేయగా ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించారు. 150 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని బోయపల్లి బోర్డ్ కు చెందిన పూస సుబ్బారావ్, తాండూర్ గ్రామానికి చెందిన ఒగరి సమ్మయ్య, ఆటో డ్రైవరు మగ్దూం లను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు కొనుగోలుదారులు వీటిని కర్నూల్ నుండి గుంటుపల్లి శ్రీనివాస్ వద్ద కొనుగోలు చేసినట్లు డిసిపి వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైవిసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసి పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారీ నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగానే అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ, ఎస్సై ప్రసాద్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

# హీమోఫిలియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలి

సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్




మంచిర్యాల, 16,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): హీమోఫిలియా ఒక వారసత్వ రక్తవ్యాధి అని, ఈ వ్యాధితో బాధపడుతున్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. మన శరీరంలో గాయం జరిగిన ప్పుడు రక్తం గడ్డకట్టేందుకు అవసరమైన గడ్డకట్టించే ఘటకాలు హీమోఫిలియా బాధితుల్లో తక్కువగా ఉండటం లేదా సరిగా పనిచేయకపోవడం వల్ల చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. హీమోఫిలియా ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుంది. హీమోఫిలి యా--ఏలో ఎనిమిదో గడ్డకట్టించే ఘటకం లోపం ఉండగా, హీమో ఫిలియా బీలో తొమ్మిదో గడ్డకట్టించే ఘటకం లోపం ఉంటుంది. ఈ వ్యాధి తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని తెలిపారు. ఈ వ్యాధిగ్రస్తుల్లో చిన్న గాయాలకు అధిక రక్తస్రావం, ముక్కు నుండి రక్తం కారడం, కీళ్లలో నొప్పి మరియు వాపు, శరీరంలో అంతర్గత రక్తస్రావం, దంత చికిత్సల సమయంలో ఎక్కువ రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. హీమోఫిలియా ప్రధానంగా జన్యుపరంగా తల్లి ద్వారా పిల్లలకు సంక్రమిస్తుందని, కొన్నిసార్లు కొత్తగా కూడా ఈ వ్యాధి ఉద్భవించవచ్చని తెలిపారు. ఈ వ్యాధికి పూర్తిగా నయం చేసే చికిత్స ప్రస్తుతం లేకపోయినా, గడ్డకట్టించే ఘటకాల చికిత్స, వైద్యుల పర్యవేక్షణలో నిరంతర పరీక్షలు, గాయాల నివారణ చర్యలు, సమతుల్య ఆహారం ద్వారా నియంత్రణ సాధ్యమని చెప్పారు. ఇటీవలి కాలంలో జన్యు చికిత్స వంటి ఆధునిక వైద్య విధానాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా 'ప్రపంచ హీమోఫిలియా దినోత్సవం'ను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినోత్సవం ద్వారా హీమోఫిలియా వంటి అరుదైన రక్తవ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, బాధితులకు సరైన చికిత్స అందేలా చర్యలు చేపట్టేలా ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. 1989 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, ప్రపంచ హీమోఫిలియా సమాఖ్య వ్యవస్థాపకుడు ఫ్రాంక్ ష్నాబెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ రోజును గుర్తిస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా హీమోఫిలియా బాధితులకు సేవలు అందిస్తున్నద ని చెప్పారు. ఈ సంవత్సరం "నిర్ధారణ సంరక్షణకు మొదటి అడుగు" అనే అంశంతో కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. రక్తదానం, అవగాహన కార్యక్రమాలు, బాధితులకు మానసిక ప్రోత్సాహం, ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం ద్వారా ప్రజలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. హీమోఫిలియా బాధితులకు అండగా నిలుస్తూ, రక్తవ్యాధులపై అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన అన్నారు.

# శ్రీరాంపూర్ సీఈఆర్ క్లబ్‌లో ఈనెల 19న మహా ఆత్మీయ సమ్మేళనం

## సింగరేణి భవన్‌లో "శ్రమయేవ పూజ్యతే" వాల్ పోస్టర్ బ్రోచర్ విడుదల



**మంచిర్యాల, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియం 34 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "శ్రమయేవ పూజ్యతే" నినాదంతో ఈనెల 19న ఆదివారం మహా ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. అధికారులు, క్రీడాకారులు, కళాకారులు ఒకే వేదికపై కలుసుకునే ఈ ప్రత్యేక కార్యక్రమం సీఈఆర్ క్లబ్ పరిధిలోని ప్రగతి స్టేడియంలో సాయంత్రం 5 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి గురువారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో వాల్ పోస్టర్ ఫ్యూచర్ ను ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్. భాస్కర్, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) (రిటైర్డ్) టి.పి.ఎ. ప్రేమ్ కుమార్, సమ్మేళన కోఆర్డినేటర్ గూడూరు యాదిరెడ్డి, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థల్లో తొలిసారిగా ఉద్యోగులు, అధికారులు, క్రీడాకారులు, కళాకారులు కలిసి ఒకే వేదికపై ఆత్మీయంగా కలుసుకునే మహాసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రిటైర్డ్ క్రీడాకారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కోఆర్డినేటర్లు సహా అనేక మంది పాల్గొననున్నారని చెప్పారు. ఈ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని సింగరేణి కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రగతి స్టేడియం 12 ఫిబ్రవరి 1992న స్థాపించబడగా, ప్రస్తుతం 34 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ మధురస్మృతులను నెమరువేసుకుంటూ "అలయ్-బలయ్" కార్యక్రమంగా ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారు. స్టేడియం అభివృద్ధికి కృషి చేసిన అధికారులు, రాణించిన క్రీడాకారులు, కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. "ప్రగతి స్టేడియం పిలుస్తోంది రా..." అనే నినాదంతో, "శ్రమయేవ పూజ్యతే" భావంతో నిర్వహిస్తున్న ఈ మహా ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# దొంగ సయ్యద్ నవీద్ అలీ ఏ బడా ముష్రఫ్ పై పిడి యాక్ట్

**ఇప్పటివరకు ఇతని పై 23 కే సులు 20 దొంగతనం కేసులు, మూడు గంజాయి కేసులు**

**సెల్ఫోన్ స్నాచింగ్,దోపిడిలకు పాల్పడిన నిందితుడు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్**

**ప్రవర్తన మార్చుకోకుండా మరల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగపై పిడి యాక్ట్**

**ఇదివరకే చర్లపల్లి జైలు లో ఉన్న నిందితునికి పిడి యాక్ట్ ప త్రాలు అందజేత**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో ని సంజయ్ నగర్ కు చెందిన సయ్యద్ నవీద్ అలీఏబడా ముష్రఫ్ ఏ ముషూ ం/శీ సయ్యద్ జహీర్, పై పిడి యాక్ట్ నమో దు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పె క్టర్ బి.సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్, నిర్మ ల్, నిజామాబాద్ జిల్లాల పరి ధిలో వరుస దొంగతనాలకు, సెల్ ఫోన్ స్నాచింగ్ కు, దోపిడీలకు పాల్పడుతున్న దొంగ సయ్యద్ నవీద్ అలీ ఏబడా ముష్రఫ్ ఏ ముషూ పై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు పి డి యాక్ట్ నమోదు చేశారు. నిందితుడు గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ, ఇప్ప టివరకు సుమారు 20 దొంగత నం కేసుల్లో, 3 గంజాయి కేసు ల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఆదిలాబాద్ వన్ టౌ న్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకా రం, సయ్యద్ నవీద్ అలీ ఏబ డా ముష్రఫ్, సంజయ్ నగర్ ఆదిలాబాద్ పట్టణానికి చెం దిన వ్యక్తి, గత కొన్ని సంవత్స రాలుగా దొంగతనాలకు, దోపి డీలకు, సెల్ఫోన్ స్నాచింగ్ కు పాల్పడుతూ ఉన్నాడని తెలి పారు. ఇతనిపై 23 కేసులు న మోదు కాగా, అందులో 1 కే సులో కోర్టు ద్వారా నేరం నిరూ పణ పొంది జైలు శిక్షను అను భవించారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఈ మధ్య లో అతనిపై 1 టౌన్, టూ టౌన్ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో 6 కేసులు నమోదు అయి నట్లు తెలిపారు. గతంలో పలు మార్లు చేసిన దొంగతనాలకు జైలు శిక్ష అనుభవించినా, జై లు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తనలో మార్పు లేకుండా మళ్లీ దొంగ తనాలకు పాల్పడుతూ ప్రజ ల్లో భయాందోళనలు సృష్టిస్తు న్నాడు. ఇలాంటి పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకుని, ప్రజ ల భద్రతను కాపాడడం కోసం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మ ళ్లీ పిడి యాక్ట్ నమోదు చేశారు. ఇదివరకే పలు నేరాలు చే సిన కేసులలో చర్లపల్లి జైలు లో ఉన్న నిందితునికి అక్కడే పీడీ యాక్ట్ పత్రాలను అందజే సినట్లు తెలిపారు. నిందితుల అక్రమ కార్యకలాపాలను అరి కట్టడమే తమ లక్ష్యం అని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పె క్టర్ బి సునీల్ కుమార్ మాట్లా డుతూ, పదేపదే నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీ సుకుంటామని, చట్టం పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చ రించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అరైవ్ అలైవ్"లో భాగంగా 'నో హెల్మెట్ నో ఎంట్రీ' అమలు



**మంచిర్యాల, 16,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతను మెరుగుపరచడం మరియు హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో 'నో హెల్మెట్ -- నో ఎంట్రీ' విధానంఅబ అమలు చేస్తున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. డీసీపీ కార్యాలయం సహా మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేసే సిబ్బంది హెల్మెట్ లేకుండా వస్తే ఆవరణలోకి అనుమతించ బోమని స్పష్టం చేశారు. హెల్మెట్ వినియోగం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అత్యంత ముఖ్య మని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై కఠిన నియంత్రణలు అమలు చేస్తూ, ప్రజల్లో రోడ్డు భద్రతపై బాధ్యతాయుత దృక్పథం పెంపొందించడం లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించా లని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## "ఏ" గ్రేడ్ పదోన్నతికి ఈపీ ఆపరేటర్స్ పరీక్ష వెంటనే నిర్వహించాలి

జీఎం కి వినతి పత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**"బి" గ్రేడ్ నుండి "ఏ" గ్రేడ్ కు పదోన్నతి కోసం ఈపీ ఆపరేటర్లకు పరీక్షను వెంటనే నిర్వహించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్థానిక జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సత్తుపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లు "బి" గ్రేడ్‌లో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని "ఏ" గ్రేడ్‌కు అర్హత పొందినప్పటికీ, పదోన్నతి పరీక్షలు నిర్వహించక పోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 1, సెప్టెంబర్,2025 మరియు 1, మార్చి,2026 నాటికి అర్హత సాధించిన ఆపరేటర్లకు తక్షణమే పరీక్ష నిర్వహించి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన జీఎం చింతల శ్రీనివాస్ ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్టి కిరణ్, ఇక్బాల్, శ్రీధర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా వాంకిడి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కె. అనిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఇటీవల చైర్మన్‌గా నియమితులైన అనంతరం తొలిసారిగా వాంకిడికి విచ్చేసిన ఆయనను మండల, టౌన్ స్థాయి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. అనిల్ మాట్లాడుతూ, తనకు ఈ హోదా రావడానికి సీనియర్ నాయకుల సహకారం కీలకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, యువజన అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, టౌన్ అధ్యక్షుడు అనిల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఏఎస్పీ చిత్తరంజన్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బేన మండల అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రెబ్బెన బస్టాండ్ వద్ద మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు వేగ పరిమితులను అతిక్రమించకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని ఆయన తెలిపారు. అలాగే వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, రాత్రి వేళల్లో లైట్లు సరిగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఏఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి

**పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 16, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమం లో ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ప్రాంగణంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా వేం నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. రాజ్యసభ సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన వేం నరేందర్ రెడ్డి తన పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారం, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తమైంది.

## ప్రత్యేక సర్వీస్ రూల్స్ రద్దు చేయాలి

**ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి**

**విద్యుత్ సంస్థలో సమానత్వం పాటించాలి**

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**




**మంచిర్యాల, 16,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని విద్యుత్ కార్యాలయం ముందు జరుగుతున్న విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు గురువారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన ప్రత్యేక సర్వీస్ రూల్స్ వల్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అదే విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం బాధాకరమని విమర్శించారు. వెంటనే ఆ ప్రత్యేక సర్వీస్ రూల్స్‌ను రద్దు చేసి, విద్యుత్ సంస్థలో సమాన త్వాన్ని పాటించాలని కోరారు. కర్ణాటకలో అమలైన ఉమాదేవి కేసు తీర్పును ప్రస్తావిస్తూ, ఎమర్జెన్సీ సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగకుండా మానవ త్వంతో వ్యవహరించి ఔట్సో ర్సింగ్ మరియు ఆర్టిజన్ ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలనిసూచించారు అలాగే, ప్రభుత్వం స్పందించ క పోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించి, మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఇంచా ర్జ్ రవీందర్, ఈసీ మెంబర్ ఎండీ మతిన్ ఖాన్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, నాయకులు ఆయిల్ల లక్ష్మణ్, అడ్వకేట్ నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**జైపూర్, ఏప్రిల్ 16: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పనితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. కార్యాలయ సిబ్బంది ప్రతిరోజూ నిర్ణీత సమయానికి విధులకు హాజరుకావాలని ఆదేశించారు. భూభారతి సంబంధిత పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సాదాబైనామా అప్లికేషన్లను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సమగ్రంగా విచారణ చేసి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆర్డీవో స్పష్టం చేశారు.

## సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజా జ్యోతి ):** జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కళాశాల ప్రిన్సిపల్ ఆర్. పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ జి. అనూష మరియు అధ్యాపక బృందంతో కలిసి అడ్మిషన్లకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 --27 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. 2018 నుంచి ఇప్పటివరకు కళాశాల అత్యుత్తమ వార్షిక ఫలితాలతో విద్యను అందిస్తూ మంచి ప్రతిష్టను సంపాదించింద న్నారు. విద్యార్థినుల ఉన్నత విద్యాభివృద్ధి, పోటీ పరీక్షల శిక్షణ కోసం ప్రత్యేక తరగతు లు నిర్వహించడంతో పాటు, వారి మానసిక వికాసానికి రోజువారీ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కళాశాలలో బి.ఏ., బి.కాం. బి.ఎస్సి. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన మహిళా అధ్యాపకులచే బోధన అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినులకు కాస్మోటిక్ ఛార్జీలు, యూనిఫాం, ట్రాక్ షూ, నోట్ బుక్స్, స్పోర్ట్స్ షూ, స్టేషనరీ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అదనంగా ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, 10 వేలకుపైగా పుస్తకాలతో గ్రంథాలయం, రుచికరమైన భోజనం, ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్లు కూడా ఉన్నాయని వివరించారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా కళాశాల కార్యాలయంలో లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఈనెల 27న కౌన్సిలింగ్ నిర్వహించి, జూన్ 1వ తేదీ నుండి తరగతులు ప్రారంభించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 16 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటును భారత్--పాకిస్తాన్ విభజనతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయని తెలిపారు. తేజస్వి సూర్య మతి తప్పి మాట్లాడుతున్నారని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుల అసలు ఉద్దేశ్యం ఏమిటి, ఆయన మాట్లాడిన మాటలు ఏమిటి అనే విషయంలో స్పష్టత లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని వంశీకృష్ణ విమర్శించారు. ఆయన మాట్లాడుతున్న సమయంలో కూడా బీజేపీ తెలంగాణ ఎంపీలు అడ్డుకునే పరిస్థితిలో లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ మొదటి నుంచి తెలంగాణకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించిన ఆయన, ప్రధాన మంత్రి నుండి ఆ పార్టీ కీలక నేతల వరకు పలుమార్లు తెలంగాణ ఏర్పాటును కించపరిచేలా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మహిళల హక్కుల విషయంలో బీజేపీ వైఖరిని కూడా ఆయన తీవ్రంగా విమర్శించారు. వివాదాస్పద వ్యక్తులకు టికెట్లు ఇచ్చి ప్రోత్సహించిన పార్టీగా బీజేపీ వ్యవహారం చిందని ఆరోపిస్తూ, అలాంటి పార్టీ మహిళల హక్కుల గురించి మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు.ఇక, కేటీఆర్ సామాజిక మాధ్యమాల ద్వారా టాపిక్ డైవర్షన్‌కు పాల్పడుతున్నారని విమర్శించారు. తెలంగాణను సాధించింది, తెలంగాణ కోసం పోరాడింది, ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని అ న్నారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీకి ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేశారు.

## ఎంపీడీఓ సత్యనారా యణ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న తాహసిల్దార్, డిఎస్పి,సీఐ

### రోడ్డు భద్రతా ప్రాణరక్షణే ముఖ్యం. పరిశుద్యం, ఆరోగ్యం, విద్యా,సంక్షేమ పథకాలు. అమలుపై:

### ప్రణాళిక బద్ధమైన అభి వృద్దే లక్ష్యం తహసిల్దార్ రహీముద్దీన్:



**ఏప్రిల్ 16, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రం లోని రైతు వేదికలో ఎంపీడీఓ,పి. సత్యనారాయణ అధ్యక్ష తన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం లోభాగంగా మండల స్థాయి సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ (డిపిఆర్ఈ) ఆజ్మీరా ధర్మేంద్ర,కాగజ్నగర్ డీఎస్పీ వహీదుద్దీన్,కౌటాల సీఐ సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తాహసిల్దార్ రహీముద్దీన్ అన్ని శాఖల మండల అధికారులతో కలిసి అన్ని గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్, ఎస్హెచ్జీ మెంబర్, పంచాయతీ సెక్రటరీలకు నిర్వహించిన సమావేశం లో అధికారులు మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ద్వారా ప్రణా ళిక బద్ధమైన అభివృద్దే లక్ష్యంగా ప్రతి గ్రామంలో పరిశుద్యం,ఆరోగ్యం, విద్యా,సంక్షేమ పథకాల అమలు పై దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలం రాకముందే డ్రైనేజీల శుభ్రత, పరిశుద్ధ నిర్వహణ, శుభ్రత చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అదే విధంగా ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందేలా చూస్తామని అన్నారు. మౌలిక సదుపాయాలు పెండింగ్ లో ఉన్న సివిల్ పనులు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల మరమత్తులను పూర్తి చేస్తామని అన్నారు. హరితహారం రాబోయే వర్షాకాలం కోసం నర్సరీ లలో మొక్కలు సిద్ధం చేసి నాటడం కోసం ప్రణాళిక లు రూపొందిస్తామని అన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ వహీదుద్దీన్ మాట్లాడుతూ...రోడ్డు భద్రత అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ రోడ్డు ప్రమాదాల కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించి, విశ్లేషించి క్లుప్తకరించి వర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, మెడికల్, ఐసిడిఎస్, విద్యాశాఖ,ఐకెపి, ఉపాధి హామీ,ఎంపీఓ, సెక్రటరీలు, సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 18న నస్పూర్ కాలనీలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్



**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ప్రతినెల నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఈనెల 18న నస్పూర్ కాలనీలో నిర్వహించనున్నట్లు డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నస్పూర్‌లోని మనోరంజన్ సముదాయంలో ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని మాతా రీసెర్చ్ సెంటర్‌కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ విశ్వానాథ మహర్షి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడనుందని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులు అయిన రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్)తో పాటు మలబద్ధకం, పక్షవాతం, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయనున్నట్లు వివరించారు.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అలాగే స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గిరిజన హాస్టల్ వర్కర్ల 8 నెలల వేతనాలు పెండింగ్ సీఐటీయూ ఆందోళన హెచ్చరిక



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్లకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించలేదని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆరోపించింది. ఆసిఫాబాద్ గిరిజన బాలుర పాఠశాలలో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ, వేతనాల పెండింగ్ కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవులు సమీపిస్తున్నప్పటికీ గత ఏడాది సమ్మర్ క్యాంప్ వేతనాలు కూడా ఇప్పటికీ విడుదల కాలేదని ఆయన విమర్శించారు. గత సమ్మె సందర్భంగా గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య, జిల్లా నాయకులు కుమ్రం సత్యవతి, కోవ సురేందర్, నైతం మధుకర్, తుమ్రం నాగరావు, వెడ్మ తిరుమల్ రావ్, నైతం తారబాయి తదితరులు పాల్గొన్నారు.

## రోజువారీ పర్యవేక్షణ తో మారుతున్న వార్డ్ నెంబర్ 3 రూపు రేఖలు

ప్రజల ప్రశంసలు పొందుతున్న కౌన్సిలర్ అలియా బేగం ముబీన్



ఏప్రిల్ 16, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో జకవర్గం కాగజ్ నగర్ మండలం పట్టణంలోని 3వ వార్డులో రోజు వారి పర్యవేక్షణలో భాగంగా పరిశుభ్రత పనులు మారుతున్న రూపు రేఖలు పరిశుభ్రత పనులు వేగం గా కొనసాగుతున్నాయి. కాలనీ పరిశుభ్రతతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని వార్డ్ కౌన్సిలర్ అలియా బేగం ముబీన్ తీసుకుం టున్న ప్రత్యేక చొరవతో అభివృద్ధిపనులుఊపందు కుంటున్నాయని ప్రజలు కౌన్సిలర్ అలియా బేగం ముబీన్ ను ప్రశంసిస్తు న్నారు. మూడవ వార్డు ప్రజలు మాట్లాడుతూ..కౌన్సిలర్ గా అలియా బేగం,ముబీన్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ, ఎక్కడా అలసత్వానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నా రని అన్నారు. కాలనీ సమస్యలను వెంటనే గుర్తించి,తక్షణమే స్పందించి పరిష్కరిస్తు న్నారని అన్నారు. సమర్థవంతమైన చర్యలు అమలు పరుస్తూ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రత్యేకంగా ప్రధాన కాలువల శుభ్రత, చెత్త సేకరణ వ్యవస్థ మెరుగుదల, డ్రైనేజీల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు నిరంతర పర్య వేక్షిస్తున్నారని అన్నారు. దీంతో కాలనీలో పరి శు భ్రత స్థాయి గణనీయంగా మెరుగుపడిందని స్థానిక ప్రజలు పేర్కొంటు న్నారు.అదేవిధంగా ప్రజల ఆరోగ్యం, సౌకర్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ తీసుకుంటున్న ఈ చర్యల పై కౌన్సిలర్ అలియా బేగం.ముబీన్ ను కాలనీ ప్రజలు ప్రశాంసిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇంత వేగంగా, క్రమబద్ధంగా పనులు జరుగుతాయని ఊహించలేదు. అంటూ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అలియా బేగం ముబీన్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం మా ప్రధాన లక్ష్యం.వార్డ్‌ను పరిశుభ్ర గా ఉంచడం మా బాధ్యత గా భావించి ప్రతిరోజూ స్వయంగా పనులను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. డ్రైనేజీలు, చెత్త సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల సహకారం ఉంటే మా వార్డ్‌ను మరింత పరిశుభ్రంగా, ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అన్నారు.

## ఐదు రోజులపాటు ఎల్లమ్మ బోనాల నిర్వహణ



సారంగాపూర్, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి మండల కేంద్రం లోని ఎల్లమ్మ గుట్ట ఎల్లమ్మ పండుగను శనివారం నుండి బోనాల కార్యక్రమం ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించ భడు తుందని,ఈ సందర్భంగా గౌడ కులస్తులు బోనాలతో ఊరేగిం పుగా గ్రామంలో ప్రదర్శన డప్పు వహీద్యా కళాకారులతో విన్యాసాలు, మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడు తుందని తెలిపారు. మండ లంలోని గౌడ కులస్తులు, ఎల్లమ్మ తల్లి భక్తులు విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం సభ్యులు అన్నారు.

## కాగజ్నగర్ ఎక్స్‌రోడ్ వద్ద దుర్ఘటన 18 మేకలు మృత్యువాత



ఆసిఫాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ సమీపంలోని కాగజ్నగర్ ఎక్స్‌రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన బొలెరో వాహనం మేకల మందను ఢీకొట్టడంతో 18 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో నాలుగు మేకలు తీవ్రంగా గాయపడ్డాయి. ఘటన అనంతరం వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతిచెందిన మేకలు ఎవరివి అన్న వివరాలు, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 9వ రోజు చేరుకున్న టి.వీ. ఏ. ఈ. జె.ఏ.సి సమ్మె



ఆదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టి వి ఏ ఈ జె ఎ సి )ఆధ్వర్యంలో గురువారం ఆదిలాబాద్ జిల్లాలో విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా 9 వ రోజు నిరసన తెలిపారు. వారు డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించింది. కానీ ఒకే సంస్థలోఒకే రూల్ ఉండాలి. కానీ రెండు రూల్స్ పెట్టి ఆర్టిజన్లుగా విభజించి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. అలా కాకుండా ఒకే సంస్థలో ఒకే రూల్ ఉండాలి, సమాన పనికి సమాన వేతనం ఉండాలి. అలాగే విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ చేయాలి. ఇది మా యొక్క ప్రధానమైన డిమాండ్ అలాగే ఎస్పీడీసీఎల్ లో పనిచేస్తున్నటువంటి అన్మాడ్ కార్మికులను 300 మందిని ఆర్టిజన్ గా గుర్తించారు.కానీ ఎన్పీడీసీఎల్ లో అన్మాడ్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించలేదు వారిని కూడా ఆర్టిజన్గా సంస్థలో విలీనం చేయాలి. మరియు కంప్యూటర్ ఆపరేటర్లకు పిసి రేట్ వర్కర్లకు మీటర్ రీడర్లకు జీవో 11 ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇంటింటా వెలుగు నింపాలని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ విద్యుత్ సరఫరా చేసే ఆర్టిజన్ బతుకుల్లో ఎప్పుడు చీకటిగానే ఉంటుంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఈ యాజ మాన్యం స్పందించి మా యొక్క న్యాయమైన డిమాండ్లను నేరవే ర్చాలని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టి. వి.ఏ.ఈ.జె. ఏ. సి జిల్లా అధ్యక్షుడు లతీఫ్, జిల్లా సెక్రటరీ సంజీవ్ నాయక్, కార్యదర్శి మోసిన్ ఖాన్, నుగురు మహేష్, అశోక్ ,ప్రసాద్, రవి కార్మికులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త వేరు చేయాలి: మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్ ఎండి అహ్మద్



ఆసిఫాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ పట్టణ పరిశు భ్రత కోసం ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్ సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 20వ వార్డులో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. హోమ్ కంపోస్టింగ్ ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేసుకో వాలని సూచించారు. ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముందస్తు హౌస్ టాక్స్ చెల్లింపులకు 5 శాతం రాయితీ ఉందని తెలిపారు. వార్డులో దోమల నివారణ చర్యలు చేపట్టగా, చిల్డ్రన్ పార్కును పరిశీలించి పరిశుభ్రత, మొక్కల సంరక్షణపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు కు సన్మానం

ఉట్నూర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి ) ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాయి సిడం చిత్రుకు గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేబీసీ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అదన కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రుకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ నాయకులు కొండపర్తి అశోక్, అమృత్, తదితరులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## సోనాలాలో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి' వైద్య శిబిరం



సోనాల ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి : ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ప్రజా పాలన – ప్రగతి' కార్యక్రమంలో భాగంగా సోనా ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ ఆదేశాల మేరకు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం శిబిరానికే పరిమితం కాకుండా ప్రతి సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటి కీ వెళ్లి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నా రు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన రక్త పరీక్షలు చేసి, తగిన జాగ్రత్తలు సూచిస్తున్నామని వెల్లడించారు. ఈ సేవల ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పిహెచ్‌సి సూపర్ వైజర్ కవిత, ఫార్మసీ ఆఫీసర్ మనోహ ర్, హెల్త్ అసిస్టెంట్, లింగ రెడ్డి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఆదిలాబాదు నియోజకవర్గ శాసన సభ్యులు పాయల శం కర్**

**మున్సిపల్ విలీన వార్డుల అభివృద్ధికి 30 కోట్లు**

**స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)**దప్రభుత్వం ఏదైనా అంతిమం గా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాదు ని యోజకవర్గ శాసన సభ్యులు పాయల శంకర్ అన్నారు. ప్ర జాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహిం చిన మున్సిపల్ స్థాయి సమా వేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిప ల్ చైర్ పర్సన్ బండారి అనూష, వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ముందుగా ము న్సిపల్, వైద్య, పోలీస్ శాఖల ద్వారా అమలవుతున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సందే శాన్ని సమావేశంలో అధికారులు వివరించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు మంజూ రైన రుణాల చెక్కులను అతిథులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వ్యాపారాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు మా ట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా అంతిమంగా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యే యమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియ జేయడానికి 99 రోజుల ప్రణా ళిక చేపట్టడం జరిగిందని, అధికారులు ప్రజలవద్దకు వచ్చి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. దరఖాస్తుదారుల సమస్యలపై తీసుకున్న చర్యలపై లేఖల ద్వారా తెలియజేసేలా కొత్త నాందికి శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా మున్సిపల్ అధి కారులకు సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ, మున్సిపల్ వీలైన వార్డుల అభివృద్ధికి 30 కోట్లు కేటాయించడం జరిగిందని, పట్టణానికి శాశ్వత నీటి సమ స్య పరిష్కారంతో పాటు సమగ్ర అభివృద్ధి కోసం పటిష్టమైన ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో నీటి పంపింగ్‌లో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి ప్రో గ్రామ్‌లో భాగంగా లండ సాగ్రి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్య త ఇచ్చి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. వచ్చే ఏడాది అక్టోబర్ నుండి జనవరిలోపు ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, ఇది పూర్తయితే వే సవిలో కూడా పట్టణానికి పు ష్కలంగా నీరు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ కౌన్సిల్, అధికారులు మరిన్ని కొత్త ప్రాజెక్టులను గుర్తించి డి టైల్డ్ రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే, మున్సి పాలిటీ యొక్క అంతర్గత వనరులను పెంచుకోవడం ద్వారా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయవచ్చని తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ భరోసా బీ మా' పథకాన్ని ప్రారంభించబోతుందని, దీని ద్వారా కుటుం బంలో సంపాదించే వ్యక్తి చనిపోతే 5 లక్షల రూపాయల బీ మా అందుతుందని వివరించారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యా ర్థుల కోసం ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.దమున్సిపల్ చైర్ పర్సన్ బండా రి అనూష మాట్లాడుతూ, ప్ర జల సంక్షేమం కోసం ప్రభు త్వం అనేక కార్యక్రమాలు చేప డుతుందని, అర్హులైన వారికి పథకాలతోపాటు ఆయా శాఖల వారీగా చేపడుతున్న కార్య క్రమాలపై అవగాహన కల్పించేలా 99 రోజుల యాక్షన్ ప్లా న్ తెలియజేయడం జరుగు తుందన్నారు. ప్రతి శాఖకు వారం రోజుల సమయం కేటాయించి వారి నివేదికలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించా రు.అనంతరం పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించిన పో స్టర్ ను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, అదనపు కలెక్టర్‌లు ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎల్డీ ఎం ఉత్పల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, డీఎం హెచ్ ఓ రాథోడ్ నరేందర్, డీ వై ఎస్ఓ శ్రీనివాస్, సంక్షేమ అ ధికారి మిల్కా, ట్రాఫిక్ ఎస్సై దేవేందర్, తహసిల్దార్ శ్రీని వాస్, కౌన్సిలర్లు అన్నపూర్ణ, స్వాతి, ధోని జ్యోతి, చరణ్ గౌడ్, మున్న జైస్వాల్, గంట జీవన్, విజయ్, ఆత్రం వేంక టేష్, నాగ్ సేన్, మహెబూబ్, సంజయ్, అంగన్వాడీలు, ఇ తర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో 'సిసి' నిఘా: గ్రామ పంచాయతీ వినూత్న నిర్ణయం



**సోనాల ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి )** మండల కేంద్రమైన సోనాలలో శాంతిభద్రతల పరిరక్ష ణే ధ్యేయంగా గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామంలో నేరాల నియంత్రణ, దొంగత నాల అదుపు మరియు అసాంఘిక కార్యకలా పాలకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామ పంచాయతీ నిధులతో ప్రధాన కూడళ్లలో సిసి (జజ) కెమెరాలను ఏర్పాటు చేశారు.

**ప్రజా రక్షణే ముఖ్యం:** గత కొన్ని రోజులుగా పెరుగుతున్న రాకపోకలు, అపరిచిత వ్యక్తుల సంచారాన్ని దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ మరియు పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామం లో మొత్తం12 జజ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్తుల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. సిసి కెమెరాల ఏర్పాటు వల్ల నేరగాళ్లలో భయం కలగడమే కాకుండా, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు నిందితులను పట్టుకోవ డం పోలీసులకు సులభతరం అవుతుంది. గ్రామ ప్రజలు కూడా అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని కోరారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్ష సమావేశం






**సారంగా పూర్, ఏప్రిల్ 16,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల పాలన ఐదు విడతలుగా కొనసాగుతుంది.ఈ కార్యక్రమం పై సమీక్షా సమావేశం ఎంపీడీవో లక్ష్మి కాంత్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో 99 రోజుల ప్రణాళికలో గ్రామాల పారిశు ధ్యం,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు,మంచి నీటి సౌకర్యం,సిసి రోడ్ల మురికి కాలువల నిర్మాణం, విధిదీపాలు,ప్రజా సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హది,మండల ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, తాహసిల్దార్ సంధ్యారాణి,ఎంపీఓ అజీజ్ ఖాన్, ఎంఈఓ మహేందర్,ఏవో హైమద్,ఏపిఎం మాధురి,అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు, ఎలక్ట్రికల్ ఏఈ బానోజీ సాయికుమార్, పి ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఇ వేణు,పంచాయతీ కార్యదర్శిలు, స్వయం సంఘ సభ్యులు,తదితరులు హాజరయ్యారు.

# వడూర్ లో ఉపాధి హామీ పనుల తనిఖీ

**నేరడిగొండ ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** మండలంలోని వడూర్ గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ శేఖర్, సర్పంచ్ కూన శ్రీకాంత్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలు చేస్తున్న పనిని, మస్టర్ రోల్స్‌ను తనిఖీ చేశారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని గ్రామంలోని అర్హులైన కూలీలందరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. పనుల్లో నాణ్యత పాటించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్



ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక



బోథ్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)బోథ్ మండల కేంద్రంలోని షాదీ ఖానాలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు స్టాళ్లను అధికారులు పరిశీలించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖలు చేపడుతున్న ప్రగతి పనుల నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాలలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యలను విన్న అధికారులు సానుకూలంగా స్పందించి ఆ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, సుభాష్ చందర్, ఎంపీడీవో ఎల్ రమేష్, ఎస్సై పురుషోత్తం, ఏవో రవితేజ, శ్రావణ్, ఏపీవో జగదీరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐకెపి, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సిబ్బంది, పలు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సైద్ పూర్ చెరువు పునరుద్దర ణ తో సాగునీటి సౌకర్యం మెరుగు

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)సైద్ పూర్ చెరువు పునరుద్దరణ తో సాగునీటి సౌకర్యం మరింత మెరుగు పడుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గురు వారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ సాత్నాల మండలం సైదేపూర్ చెరువు పునరుద్ధరణ పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వ హించారు. 2018 వరదల కా రణంగా ఈ చెరువు తీవ్రంగా దెబ్బతిని అప్పటి నుండి నీటి నిల్వలు జరగకుండా నిరుప యోగంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ సయ్యద్‌పూర్ చెరువు పునరుద్ధరణతో స్థానిక రైతు లకు ఎంతో ఉపయోగం కలు గుతుందని, సాగునీటి సౌక ర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.అలాగే లాండా సంగ్వి చెరువుకు సంబంధించిన చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతా యని చెప్పారు. చెరువుల పు నరుద్ధరణ, సంరక్షణ ద్వారా భూగర్భ జలాలు పెరుగుతా యని, భవిష్యత్ తరాలకు నీటి వనరులు నిలకడగా ఉండేందుకు ఇది ఎంతో అవసర మని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ అధికారులు, స్థానిక ప్ర జాప్రతినిధులు, సర్పంచులు. నాయకులు సంతోష్, సురేష్ రోహిదాస్, దినేష్, మహేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసు కోండి

### సిరికొండ ప్రత్యేక అధికారి పణిందర్

### సిరికొండ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ



సిరికొండ, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సం క్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సిరికొండ మండల ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ పణిందర్ అన్నారు. ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ సిరికొండ మండల రైతు వేది కలో గురు వారం నిర్వహించారు. సిరికొండ మండల రైతు వేదికలో ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభకు హాజరైన స్పెష ల్ ఆఫీసర్, డిఎల్ పో, ఫణిం దర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని అర్హులైన వారికి అందించడం ప్రభుత్వ అధి కారుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ తుకారం, డిప్యూటీ తాసిల్దార్, ఉపేందర్, తో పాటు సిబ్బంది, ఎంపీడీవో స్టాఫ్ తో పాటు, ఎంపీ ఓ. సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాధవ్ పటేల్, డిసిసి జిల్లా కార్యదర్శి షేక్ ఇమామ్ మండల అధ్య క్షులు షేక్ ఇమామ్, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షులు బొడ్డు దత్తాత్రి, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాష్, అగ్రికల్చర్ ఏవో సుధా రాణి, మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, సూపర్వై జర్ సుమలత, స్థానిక ఎస్సై పూజ, ఐకెపి ఏవో సంతోష్ కుమార్, ఎంయు సునీల్ కు మార్, హౌసింగ్ ఏఈ గౌస్ ఖా న్ పాల్గొని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల ముందు వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతురుణ మాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్లు కరెంట్ ఉచితం, మహిళలకు వడ్డీ లేని రు ణాలు, సన్న బియ్యం ఇలా అనేక పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అధి కారులు ప్రజాప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి సర్పంచులు, ఉపసర్పంచ్ లు, పాలకవర్గం సభ్యులు, డ్వాక్రా సంఘం మ హిళలు, మండల ప్రజలు, గ్రా మస్తులు తదితరులు పాల్గొని సిరికొండ సభను విజయ వం తం చేశారు.

# భూభారతిలో గిరిజనులకు న్యాయం చేయాలి

**-జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్**



నేరడిగొండ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా గిరిజనుల భూ సమస్యలు, గ్రామాల్లోని మౌలిక వసతులపై లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్అధికారులకు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వపు ధరణి పోర్టల్ స్థానంలో వస్తున్న భూభారతి'పోర్టల్‌లో గిరిజనులకు మేలు జరిగేలా మార్పులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనులకు రెవెన్యూ పరంగా అందాల్సిన విరాసత్ (వారసత్వ) హక్కుల కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా, భూభారతి పోర్టల్‌లో ప్రత్యేకంగా విరాసత్ కాలమ్ యాడ్ చేయాలి. దీనివల్ల ఆటోమేటిక్‌గా పట్టాలు పొందే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో గిరిజనులు తరతరాలుగా ఐటీడీఏ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వస్తుందని హెచ్చరించారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న గిరిజనులకు పోడు భూముల పట్టాలను తక్షణమే పంపిణీ చేసి, వారికి భూమిపై పూర్తి హక్కులు కల్పించాలి. ప్రభుత్వం ప్రకటించిన కొత్త ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలి. పెన్షన్ల రాకతో పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం:గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి. లో-వోల్టేజీ, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ముందుకు పోతే నుయ్యి.. వెనక్కి పోతే గొయ్యి అన్నట్లుగా నేడు సర్పంచుల పరిస్థితి తయారైంది. పెన్షన్లు రాక, గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీరక ప్రజలకు సమాధానం చెప్పలేక సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలి. మహేందరజాదవ్ జిల్లా అధ్యక్షుడు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గిరిజన భూములకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలనతోనే గ్రామాల అభివృద్ధి:

**-సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్**



**నేరడిగొండ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండల కేంద్రంలో గురువారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" మండల స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ రవీందర్, తహసీల్దార్ ఖలీం, ఎంపీడీఓ శేఖర్, వైద్యాధికారి భూమారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వడూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, ఇందుకోసం పంచాయతీ పాలకవర్గం మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ మరియు ఎంపీడీఓ శేఖర్ మాట్లాడుతూ.. ప్రగతి ప్రణాళికలో భాగంగా కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. వైద్యాధికారి భూమారెడ్డి గ్రామాలలోని ఆరోగ్య పరిస్థితులు, అంగన్‌వాడీల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జేఈలు, ఏఈలు, ఏపీఓలు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి దహనం కేసులో నింది తుడు అరెస్ట్, రిమాండ్

**అన్న ఇంటిని కాల్చిన తమ్ము డు**

**ఆస్తి వివాదంలో కుటుంబం**

**సిహెచ్ రమేష్**



**ఇచ్చోడ/గుడి హత్నూర్, ఏప్రిల్ 16,( ప్రజా జ్యోతి)** గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్నూర్ గ్రామానికి చెందిన పైటానే ధనరాజ్ అనే వ్యక్తి కుటుంబ ఆస్తి వివాదం కారణంగా తన అన్న ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో పోలీసులు నింది తుడిని అరెస్ట్ చేశారు. గత 13-04-2026న ఇంట్లో ఎవరూలేని సమయంలో నింది తుడు పెట్రోల్ కొనుగోలు చేసి ఇంటిపై పోసి నిప్పంటించడం తో సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. అడ్డు కోవడా నికి ప్రయత్నించిన వ్యక్తిని కత్తితో బెదిరించి అక్కడి నుంచి పరార య్యాడు. పోలీ సులు సేకరించిన ఆధారాలపై 16-న నిందితుడి ని అదుపు లోకి తీసుకుని, అతని వద్ద నుంచి పెట్రోల్ సీసా, వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసు కున్నారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు. నిందితుడు పై టానే ధనరాజ్ పైటానే గౌతమ్, వయస్సు 28 సంవ త్సరాలు, ముత్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం. బాధితురాలు పైటానే సుజాత సాయి కిరణ్, వయస్సు 28 సంవత్సరాలు, ముత్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలం. ఈ సందర్భంగా ఇచ్చోడ సీఐ సిహెచ్ రమేష్ మాట్లాడుతూ నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**సోనాల ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి)**వివేకానంద పాఠశాల,సోనాల లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక నేత్ర వైద్య సహాయకులు అందే రాజు గారి సహకారంతో నిర్వహించడం జరిగింది... పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నేడు చాలామంది విద్యార్థులు ఎక్కువగా ఫోన్ల వాడకానికి అలవాటు పడటంతో కంటి సమస్యలు వస్తున్నాయి,కావున వాటిని దృష్టిలో ఉంచుకొని ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.వీటిలో పదిమంది విద్యార్థులకు కంటి అద్దాలను సూచించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## ప్రశంసా పత్రం అందజేత



**బోథ్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** బాల్యవివాహాలు లేని గ్రామంగా బోథ్ మండలంలోని దన్నూరు బి ఎన్నికయింది. దీంతో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల ఉన్నతాధికారులు గ్రామ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డిలకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఇలాగే ప్రతి గ్రామపంచాయతీ బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలని ఉన్నతాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కారం సుజాత పంచాయతీ కార్యదర్శి శిరీష అంగన్వాడీ టీచర్స్ రమక్క లలిత ఐ సి డి ఎస్ మమత ఐసిడిఎస్ సూపర్వైజర్ మౌనిక లలిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాజ్యసభ సభ్యులని కలిసిన మాజీ జెడ్పిటిసి



**సారంగాపూర్,ఏప్రిల్ 16,(ప్రజా జ్యోతి** రాజ్య సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని న్యూ ఢిల్లీలో నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీ ఫోరమ్ అధ్యక్షులు, మాజీ జడ్పీ టీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి సన్మానించి, శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి వేం నరేందర్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సమావేశం రాజకీయ వర్గాలలో ప్రాధాన్యత సంతరించు కుంది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు లు సుదర్శన్ రెడ్డి.,రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క హాజరయ్యారు.

## నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు స్వయం ఉపాధికి ఉచిత శిక్షణ

**ఉట్నూర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు తెలంగాణ ట్రైకర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు వుడ్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ తెలిపారు. టైలరింగ్ బ్యూటిషన్, హోటల్ మేనేజ్మెంట్, కంప్యూటర్ వేరౌజ్,సూపర్వైజర్స్, ఎలక్ట్రీషియన్స్, కంప్యూటర్ హార్డ్వేర్, కస్టమర్స్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, ఎంబ్రాయిడరీ, అటవీ నర్సరీ పెంపకం, ఇరిగేషన్ పంప్స్ టెక్నీషియన్స్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్స్ 12 రంగాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పీవో తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొని యువతీ యువకులకు విద్యార్హతలు ఎస్ ఎస్ సి,ఇంటర్, డిగ్రీ పాస్ లేక ఫీల్, అయి ఉండాలని,ఈ శిక్షణలో దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏప్రిల్ 20 లోగా ఉట్నూరైటీగా కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని పిఒ కోరారు. మిగతా వివరాల కోసం ఐసిడిఏ కార్యాలయంలోని రూమ్ నెంబర్ 7 లో సంప్రదించాలని ఐటీడీఏ పీవో యువరాజు మర్మాట్ కోరారు. అర్హులైనగిరిజన యువతి, యువకులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిఒ కోరారు.

## మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ కు ఆహ్వానం



**ఉట్నూర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి )**శ్రీశ్రీశ్రీ పరమ హంస సద్గురు శ్రీ గజానంద్ మహులి కాసోల పూషత్ యావత్మాల్ జిల్లా నందలాల గోరక్షక్ శ్రీ మహంకాళి క్షేత్రం మహర్షి మాతంగ్ ఋషి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ పంచలోహాలతో మహలక్ష్మి ప్రాణ ప్రతిష్టా పన కార్యక్రమం ఈనెల 19న ఆదివారం నిర్వహించే కార్యక్రమా నికి హాజరుకావాలని ఆదిలాబాద్ మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ ఆయన నివాసంలో గురువారం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అవన పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరవుతానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ అవిష్ దరేకార్, హెద్వేకార్,ఆశిష్,వైభవ్ జిచ్కార్, నాయకులు అరికిల్ల అశోక్, గాదెకర్ సంజీవ్, కోమ్ము రాంచందర్, తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిఒ కోరారు.

## కాలేజీలు పాఠశాల లో మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి



**సారంగాపూర్, ఏప్రిల్ 16,ప్రజా జ్యోతి** విజయం అంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదని నిజమైన విజయం అంటే ప్రస్తుత లోపాలను నేర్చుకోవడం మళ్లీ ప్రయత్నించే ధైర్యం, సమస్యలను జయించే సామర్థ్యం అని మోటివేషనల్ స్పీకర్ కౌన్సిలింగ్ గైడెన్స్ సైకాలజీ నిపుణులు ముండాలా విలాస్ తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి, సమాజం నుంచి వచ్చే ఒత్తిడి నిరాశ భావనలతో బాధపడుతున్నారన్నారు. పిల్లలను ఇతరులతో పోల్చడం విమర్శించడం వల్ల ఆత్మ న్యూనతా భావన పెరిగి ఇతర విద్యార్థుల పట్ల ద్వేషం పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని వారికి ఇష్టమైన రంగాల్లో రాణించే విధంగా చూడాలని కోరారు. పాఠశాలలు కాలేజీల లో మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాత్ర ముఖ్యమని తెలిపారు.

# అవగాహనతోనే మార్పు సాధ్యం

**"వేగం కన్నా ప్రాణం మిన్న"**
**ప్రమాదానికి గురైన కారును ప్ర జలకు కనిపించే విధంగా ఏ ర్పాటు**
**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అదనపు డీజీ**
**"అరైవ్ అలైవ్" లో భాగంగా ప్రమాదాల నివారణకు కృషి**
**ప్రభుత్వ ఆమోదిత రేడియం స్టిక్కర్లను లారీలకు అతికించి న అదనపు డీజీపి**
**గ్రేహౌండ్స్,ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కు మార్**




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)**"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ వినూత్న చర్యలు చేపట్టింది. అతివేగంతో జరిగిన ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా గుడిహత్నూర్ సమీపంలో ఏర్పాటు చేసి, గ్రేహౌం డ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అద నపు డీజీపీ డా అనిల్ కుమా ర్ చే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ పాల్గొన్నారు. భారీ వాహనాలకు వెనుక భాగంలో ప్రభుత్వం ఆమోదిత ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లను అతికించారు. వీటి ద్వారా ఎంత దూరం నుండి అయినా రేడియం స్టిక్కర్ల పై లైట్ పడినట్లు అయితే అవి మెరుస్తూ రోడ్లపై ఉన్న వాహనాలను, వాహన దారులను కనిపించే విధంగా ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అవగాహన ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. వేగం వల్ల జరిగే ప్ర మాదాల తీవ్రతను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ విధంగా ప్రమా దానికి గురైన కారును ప్రదర్శనగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ముఖ్యంగా ఓవర్ స్పీడ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల అవకా శాలు అధికమవుతాయని హెచ్చరించారు. ఒక్క క్షణం నిర్ల క్ష్యం ప్రాణ నష్టానికి దారితీ స్తుందని గుర్తుచేశారు. ఈ కా ర్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను జిల్లా పోలీసు శాఖ, సోమహైవే సంస్థల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పరిపాలన అదనపు ఎస్పీపి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సోమ సంస్థ సిబ్బంది, ఇచ్చోడ సీఐ సిహెచ్ రమేష్, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నా రు.

# రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి








## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** రహదారి ప్రమాదాల నివారణ కు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్ర జల్లో విస్తృత అవగాహన క ల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన 'రోడ్డు భద్రత అవగాహన' సమీక్షా సమావే శంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జిల్లాలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించేందు కు ముందస్తు చర్యలు తీసుకో వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సూచిక బోర్డులు, హెచ్చరిక లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫి క్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కేవలం చట్టాలు సరిపోవని, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపు అత్యంత అవసరమని తెలిపారు. ద్విచక్ర వాహనదా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు న డుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం మానుకోవాలని సూచించారు. మద్యం సే వించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేప ట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాల ల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాల న్నారు.ఈ సమావేశంలో అ దనపు (రెవెన్యూ) కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, రెవెన్యూ, రవాణా, పోలీసు, మున్సిపల్ శా ఖల అధికారులు, రోడ్లు- భవ నాల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు

## మంజూరు



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** ఇటీవల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయించిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుచాడి శ్రీహరి రావు కు మండల రైతుల తరపున మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం రోజున మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేయడమే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో ప్రత్యేకంగా మాట్లాడి రైతు సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రైతుల పక్షాన నిలబడ్డ శ్రీహరి రావు కు రైతు లందరు అండగా నిలుస్తారు అని తెలిపారు. రైతు సంక్షేమనికి అవసరం అయితే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తాం అని ఈటెల శ్రీనివాస్ అన్నారు. రైతులు ఎవరూ కూడా దళారులకు అమ్ముకో?వాద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే మద్దతు ధరకు అమ్ముకోవాలి అని వారు సూచించారు.

# రౌడీయిజం చేస్తే చర్యలు

**వ్యాపారిపై దాడి చేసిన ఘట నలో 8 మంది పై కేసు, ఐదు గురు అరెస్ట్**
**స్థలం కొనుగోలు విషయంలో ఇద్దరి మధ్యలో విభేదాలు**
**ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**
**రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** అమాయక ప్రజలపై రౌడీయి జం చెలాఇస్తే చర్యలు తప్పవని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆదిలాబాద్ పట్టణం స్టేషన్ రోడ్డులో గల దుకాణంలో వ్యాపారి అస్లాం పారిక్ పై పాత విభేదాలు, స్థలం కొనుగోలు వివాదం కారణంగా 14-04-2026 సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో ఎనిమిది మంది నిందితులు మోటార్ సైకిళ్లపై వచ్చి అక్ర మంగా దుకాణంలోకి ప్రవేశిం చి సమూహంగా దాడి చేశా రు. దాడిలో వ్యాపారికి గా యాలు కావడంతో పాటు దు కాణంలోని వస్తువులను ధ్వంసం చేసి రౌడీయిజానికి పాల్ప డ్డారు. అంతేకాకుండా అసభ్య పదజాలంతో దూషిస్తూ ప్రాణ హాని బెదిరింపులు చేశారు.బాధితుడు 15-04-2026 రా త్రి పోలీసులకు ఫిర్యాదు చే యగా, ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైం నెం. 290/2026గా కేసు నమోదు చేసి, సెక్షన్ 331(5), 118(1), 296 (ఎ), 351(2) తీ/ష 3(5)బి ఎన్ ఎస్ కింద దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో అబ్దుల్ నహీద్, షేక్ అక్బర్, ఎం.డి. ముస్తఫా, షేక్ ఉజైర్, సయ్యు ద్ రేహాన్ అనే ఐదుగురు నిం దితులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు. మి గిలిన నిందితులు అషు, సమీ ర్, షాజిల్ పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాల తో గాలింపు కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మా ట్లాడుతూ, పట్టణంలో రౌడీ యిజం, గుంపులుగా దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీ సుకుంటామని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిని ఎట్టి ప రిస్థితుల్లోనూ వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు

పాల్గొన్న 250 రిమ్స్ విద్యార్థులు

పోలీసులు, డాక్టర్లు ప్రజలను రక్షించే వ్యవస్థలో విధులను నిర్వర్తిస్తున్నారు

రోడ్డుపై హెల్మెట్ ధరించి పిల్లలతో వెళ్తున్న ఇద్దరూ వాహన దారులకు పిల్లల హెల్మెట్లు అందజేత

డిఫెన్సివ్ డ్రైవింగ్, హెల్మెట్ ఆవశ్యకత పై అవగాహన

ద్విచక్ర వాహనంపై ఉన్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 16, (ప్రజా జ్యోతి)**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజులపాటు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అనే కార్యక్ర మాలలో గురువారం మధ్యా హ్నాం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో గల రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అ వగాహన సదస్సులో రాష్ట్ర గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా. అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదా ల నివారణకు అవగాహన అత్యంత అవసరమని పేర్కొం టూ హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించా ల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్లు, పోలీసులు "లైఫ్ సేవర్స్"గా పనిచేస్తూ ప్రమాదాల్లో ప్రాణాలను కాపా డటంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని తెలిపారు. భారత్‌లో హత్యల కంటే రోడ్డు ప్రమాదా లే ఎక్కువగా జరుగుతున్నా యని, ముఖ్యంగా పాదచారు లు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతు న్నారని వెల్లడించారు. హెల్మె ట్ ధరించడం వల్ల తీవ్రమైన గాయాలు తగ్గిప్రాణనష్టం ని వారించవచ్చని, హెల్మెట్ లేకపోతే చిన్న ప్రమాదాలు కూడా ప్రాణాం తకంగా మారుతున్నా యని హెచ్చరించారు. డిఫెన్సి వ్ డ్రైవింగ్ పాటించడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకపోవడం, "స్టాప్ -- లుక్ ప్రొసీ డ్" నియమాన్ని అనుసరించడం, హైవేలపై ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం, ట్రాఫిక్ నియమాల ను ఖచ్చితంగా పా టించడం ద్వారా ప్రమాదాల ను తగ్గించవచ్చని సూచించా రు. వాహనం నడుపుతూ మొ బైల్ ఫోన్ వినియోగం చేయ రాదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో "ట్రిపు ల్ ఈఫార్ములా" కీలకమని పే ర్కొన్నారు. ప్రమాదాల వల్ల కు టుంబాల బ్రెడ్ విన్నర్లు కోల్పో వడం సమాజానికి పెద్ద నష్టం అని తెలిపారు. ఈ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో 250 డాక్టర్స్, యూజీ విద్యార్థులు, పీజీ వి ద్యార్థులు, నర్సింగ్ విద్యార్థు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 38 గ్రామాల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమా ల పాలనపై తీర్మానాలు చే యడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది జిల్లా పోలీసుల ల క్ష్యం రోడ్డు ప్రమాదాలలో మర ణాలను కనీసం 20% తగ్గించ డం అని వెల్లడించారు. డ్రైవ ర్లకు కంటి పరీక్షలు నిర్వహిం చడం మంచి కార్యక్రమమని, ఈ సందర్భంగా 25 మంది డ్రై వర్లకు ఉచితంగా కంటి అద్దా లు అందజేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భా వించాలని, అందరూ తమవంతు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా హెల్మెట్ ధరించి పిల్లల తో ప్రయాణిస్తున్న ఇద్దరు వా హనదారులకు వారి పిల్లల కోసం ప్రత్యేకంగా పిల్లల హెల్మెట్ల ను అందజేసి, వాహనంపై ఉ న్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, పరిపాలన అడిషనల్ ఎస్పీ పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాం త్, డీఎస్పీలు పోతారం శ్రీని వాస్, ఎల్ జీవన్ రెడ్డి, డాక్ట ర్స్, పట్టణ సీఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదిత రులు, పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలుచేయాలి

**అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల:** జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాల ని రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు. మండల స్థాయిలో జరిగే సమావేశాల నేపథ్యంలో గురువారం మేడిపెల్లి మండలంలోని పి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు. మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

## భద్రతా నియమాలను పాటించండి..

**సిద్దిపేట పోలీసుల వినూత్న కార్యక్రమం**

**సిద్దిపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా సిద్దిపేట జిల్లా పోలీస్ యంత్రాంగం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని వాహన షోరూమ్, పెట్రోల్ బంక్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని షోరూమ్‌ల,బంకుల యజమానుల సహ కారంతో, ప్రతి షోరూమ్ ప్రాంగణంలో మరియు పెట్రోల్ బంక్ ఆవరణలో రోడ్డు భద్రతా నియమాలను వివరించే బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడికి, చోదకులకు రోడ్డు నిబంధ నలపై ప్రాథమిక అవగాహన కల్పించడం ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాల న్నదే మా ఆకాంక్ష. షోరూమ్ స్టేక్ హోల్డర్స్ అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. వాహనదారులు కేవలం నిబంధనల కోసమే కాకుండా, తమ కుటుంబ సభ్యుల కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించి, రోడ్డు భద్రత ను ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరుతున్నాము మీ భద్రతే మా ప్రాధాన్యత.

## విద్యార్థులు చదువుతోపాటు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ధర్మారం:** మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో ఘనంగా ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ప్రిన్సిపల్ అరుణ. ఇంటర్మీడియట్ వృత్తి విద్య కోర్సులో భాగంగా ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గురువారం ధ్రువీకరణ పత్రాలను ప్రిన్సిపల్ అరుణ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందిం చుకున్నప్పుడే భవిష్యత్తులో స్థిరపాడుతారని ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. మల్లాపూర్ గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను గుర్తిస్తూ వారిని ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ మొత్తం శిక్షణ కార్యక్రమాన్ని ఒకేషనల్ ట్రైనర్స్ సుప్రజ, పుష్పలత విజయవం తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నరు.

## అధిక ఉష్ణోగ్రతల నుండి జాగ్రత్తలు వహిస్తూ విధులు నిర్వర్తించాలి

**రాజన్న సిరిసిల్ల :** అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు , సిబ్బందికి అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వడగాలుల నుండి రక్షణకు కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...తీవ్ర ఎండల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది,బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ మరియు వివిధ బందోబస్తు విధులలో పాల్గొనే వారు నీరు, గ్లూకోజ్ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఎండల ప్రభావం తగ్గించే విధంగా తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని,తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగ వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమలపై, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై, మైనర్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారుఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసిల్లలో జిల్లా కేంద్రంలో ఇసుక బక సురులు......

**తహసీల్దార్ మహేష్ ను చంపేందుకు యత్నం**

**అక్రమ దందాను అడ్డుకున్నందుకు ట్రాక్టర్‌తో తొక్కించేందుకు ప్లాన్..**

**తృటిలో తప్పిన మృత్యు ప్రమాదం**

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక బక సురులు బరితెగించారు జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా, ఇప్పుడు ఏకంగా బాధ్యతయుతమైన అధికారి ప్రాణాలకే ఎసరు పెట్టింది. అక్రమ ఇసుక రవాణాకు అడ్డువస్తే ఎవరినైనా మట్టుబెడతామన్నట్టుగా ప్రవర్తిస్తూ సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ పైనే హత్యాయత్నానికి ఒడిగట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్లిన ఎమ్మార్వో మహేష్‌కు అక్రమ రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ ఎదురైంది. తన విధుల ప్రకారం ట్రాక్టర్‌ను ఆపాలని ఆయన డ్రైవర్‌ను హెచ్చరించారు అధికారులను చూడగానే భయపడాల్సిన డ్రైవర్ శివాజీ, రాక్షసంగా ప్రవర్తించాడు. ట్రాక్టర్‌ను ఆపకపోగా, నేరుగా ఎమ్మార్వో మహేష్ పైకి పోనిచ్చి ఆయనను తొక్కించి చంపేందుకు ప్రయత్నించాడు సమయస్ఫూర్తితో మహేష్ పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. జిల్లా కేంద్రంలోనే ఒక ఉన్నతాధికారిపై ఈ స్థాయిలో దాడి జరగడం కలకలం రేపుతోంది. డ్రైవర్ శివాజీ చర్య వెనుక ఇసుక మాఫియా పెద్దల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన అధికార యంత్రాంగంపైనే దాడులు జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.